తెలుగు మెఱుగులు
గ్రంథకర్త
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0 7 0
ఆంధ్రగ్రంథమాల,
6.7, తంబుశెట్టివీది, మద్రాస్.

# ఆంధ్రపత్రిక

X7648

మదరాసు రేసులు
1949-50
జనవరి మీటింగు
21-1-1950 శనివారము
"ట్రేడ్స్" కప్

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 36 No 287 FRIDAY 20th JANUARY 1950 వెల ఒకఅణా } Founder: K.NageswaraRao

# "జాతీయ ఆర్థికాభ్యుదయ సాధనకు 'ప్లానింగ్ కమిటీ' స్థాపన అవసరం"

## నూత్నరాజ్యాంగ ఉపోద్ఘాత పఠనం: 26 వతేదీన కాంగ్రెసు సంఘాల కర్తవ్యం

న్యూఢిల్లీ, జనవరి 18 'రిపబ్లిక్ అవతరణోత్సవాలను పురస్కరించుకుని యేర్పాటుచేసే బహిరంగసభల్నిటిలో, రాజ్యాంగ చట్టం తాలూకు ప్రవేశికను చదివి వినిపించాలనీ అవసరమైతే, దాని వివరాలను ప్రజలకు విపులంగా తెలియజేయాలనీ ఈవేళ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు ఈవిషయాన్ని తెలియచేస్తూ రాష్ట్రకాంగ్రెసు సంఘాలన్నిటికీ ఉత్తరువులు జారీచేశారు

రాజ్యాంగచట్టం ప్రవేశిక ఇలా వున్నది

"భారతీయ పౌరులమైన మేము, భారతదేశమును సర్వతంత్ర స్వతంత్ర మైన సార్వభౌమత గల ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా అవతరింపజేయుటకు స్థిరసంకల్పులమై యున్నాము భారతపౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగములలో న్యాయమునూ, మత, వాక్, భావ స్వాతంత్ర్యములనూ, సర్వసమ ప్రతిపత్తి అవకాశములను కలుగజేయుటకునూ, సోదరత్వమును పెంపొంద జేయుటకునూ, వ్యక్తిగౌరవమునకు హామీయిచ్చుటకునూ, జాతీయ ఏకైక్యతను పరిరక్షించుటకునూ కృతనిశ్చయులమై యుండి, 1949 నవంబరు 27వ తేదీన ఈ రాజ్యాంగమును రాజ్యాంగ పరిషత్ సభలో అంగీకరించి చట్టముగా చేయుచున్నాము"

## రిపబ్లిక్ అవతరణ

### 26 ఉదయం గవర్నర్ జనరల్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18 భారత రిపబ్లిక్ అవతరణను జనవరి 26 వ తేదీ ఉదయం గం. 10-15 లకు గవర్నర్ జనరల్ ప్రభుత్వ భవనంలో ప్రకటించుతారు అనంతరం 31 ఫిరంగులు పేలుస్తారు

భారత రిపబ్లిక్ అవతరణ మహోత్సవాలకు సంబంధించిన సమగ్ర కార్యక్రమాన్ని, హోమ్ శాఖామంత్రివర్గం ఈవేళ ప్రకటించింది

ఈ వుత్సవాలన్నీ భారత జాతీయ సంప్రదాయానికి తగినట్టు మితవ్యయంతోనూ, గౌరవపురస్సరంగానూ యేర్పాటు చేయబడినై

జనవరి 26 తేదీ ఉదయం గం 10-15 లకు గవర్నర్ జనరల్ రిపబ్లిక్ అవతరణ ప్రకటన అనంతరం, రిపబ్లిక్ అధ్యక్షులు తమ అధికారాన్ని చేపడుతూ ప్రమాణ స్వీకారం చేస్తారు ఈ ప్రమాణ స్వీకరణోత్సవం రాయబారులు, రాజ్యాంగ పరిషత్ సభ్యులూ, యితర పౌర ప్రముఖులూ, మొదలైన గౌరవాతిథుల సమక్షంలో జరుగుతుంది వెంటనే 31 ఫిరంగులుకాల్చి అధ్యక్షుని ప్రత్యేక కేతనాన్ని ఆవిష్కరించుతారు అనంతరం అధ్యక్షులు మంత్రివర్గం చేతనూ, సుప్రీం కోర్టు న్యాయాధిపతుచేతనూ ప్రమాణం చేయించుతారు

సాయంత్రం గం 2-30 లకు ప్రభుత్వ భవనం నుంచి ఊరేగింపు బయలుదేరుతుంది రిపబ్లిక్ అధ్యక్షులు ఊరేగింపులో పాల్గొంటారు ఈ ఊరేగింపు, ప్రిన్స్ ఎడ్వర్డుప్లేస్, కౌన్సిల్ హౌసుపార్లమెంటు వీధికన్యూట్ సర్కస్ బారకాంబా రోడ్డు సికందర్ రోడ్డు, హార్డింజ్ ఎవెన్యూల మీదుగా పడి గం, 3-30లకు ఇర్విన్ స్టేడియం చేరుతుంది అక్కడ అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించుతారు రక్షణ శాఖలోని చతురంగ బలాలూ సైనిక విన్యాసాలు సెరపి పతాక వందనం చేస్తాయి ఈ బహిరంగోత్సవంలో ప్రభుత్వాధికారులూ, సంస్థానాధీశులు దగ్గిరత నుంచీ, రైతు కార్మిక వర్గాల వరకూ సగ్గటా పాల్గొనే సావకాశం వుంటుంది ఈ కార్యక్రమం గం 4 30 తో ముగుస్తుంది అటు పైని అధ్యక్షుల ఊరేగింపు తిరిగి ప్రభుత్వ భవనానికి బయలుదేరుతుంది

రాత్రి గం 8-15 అధ్యక్షులు మంత్రులకూ, రాయబార వర్గ నాయకులకూ, ఇతర గౌరవాతిథులకూ విందు చేస్తారు

ప్రభుత్వభవనమున్నిటిమీదా జాతీయ పతాకాలు ఎగురవేస్తారు దీపోత్సవాలు ఏర్పాటుచేస్తారు

27 తేది మధ్యాహ్నం 4 గం అధ్యక్షులు "మొగల్ గార్డెన్స్"లో మరో కవిందు చేస్తారు ఈవిందకు పిలైనంత మంది గౌరవాతిథులను ఆహ్వానించుతారు

రాత్రి 9-30 గం 'రీగల్ థియేటర్'లో భరతనాట్యం ఏర్పాటుచేస్తారు కళాక్షేత్ర బృందంవారూ, శ్రీమతి రుక్మిణీదేవీ కాళిదాసు 'కుమారసంభవం' ప్రదర్శించారు ఈప్రదర్శనానికి విదేశ రాయబార వర్గ నాయకులతో కలుపుకుని 600 మంది గౌరవాతిథులకు ఆహ్వాన మంటుంది

## భారత ప్రభుత్వానికి అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం సిఫార్సు

### నూత్నరాజ్యాంగ ఆశయ సాఫల్యానికి ప్రత్యేకనిపుణుల సలహా సంఘాలతో కృషిసాగించవలెనని తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 19. మూడు రోజులపాటు దేశంలోని ఆర్థికపరిస్థితిని సింహావలోకనం చేసి నేడు కాంగ్రెసు వర్కింగు కమిటి కాంగ్రెసు సంస్థ చేసిన ప్రకటనలున్నూ రాజ్యాంగంలోని పరిపాలనా విధాన సూత్రాలున్నూ ఫలప్రదం కాగలందులకు భారతప్రభుత్వం వారు సాధ్యమైనంత త్వరలో శాసనంద్వారా ప్లానింగు కమిషనును ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తూ తీర్మానించింది.

ఈ కమిషనులో కొద్దిమంది సభ్యులే ఉండాలి ఇందులో నియమింపబడేవారి విశ్వాసాలకు నిర్దిష్ట పథకానికి అనుకూలంగా ఉండాలి వీరికి దేశంయొక్క పాలన, సాంఘిక, రాజకీయ ఆర్థిక సమస్యలనుగురించీ, పరిస్థితులనుగురించీ సమగ్రజ్ఞానం ఉండాలి

ఈ కమిషను సక్రమంగా పనిచేయడాని కవసరమైన వివరాలూ, సలహాలూ ఇచ్చే నిమిత్తమై అనేకప్రవీణుల సంఘాలు తోడ్పడాలి

ప్లానింగు కమిషను ఈ దిగువ విధులు నిర్వర్తించాలి

(1) దేశంయొక్క వస్తుసాధన సంపత్తినీ, అవసరాలనూ పూర్తిగా అంచనా కట్టుట

(2) అవసరాలహెచ్చుతగ్గులు నిర్ణయించుట, వస్తుసాధన సంపత్తిని కేటాయించి, పంచుట, నిర్దిష్ట పథకంయొక్క ఆశయాలు సత్వరంగానూ, సమగ్రంగానూ సఫలమయేలాగు అవసరాల మార్పుకు అనుగుణంగా వస్తుసాధన సంపత్తి కేటాయింపులు మార్చుట

(3) దేశంయొక్క ఆర్థికాభివృద్ధిని కొన్ని దశలుగా విభజించి, ఏదశ ఎంతకాలం సాగేదీ నిర్ణయించి ప్రతిదశకూ అవసరమైన దోహదంచేయుట, నిర్దిష్ట పథకాన్ని తయారు చేయడంలోనూ, అమలుజరపడంలోనూ

(2 వ పేజి చూడుడు)

## 'మిస్టర్ ప్రెసిడెంట్'

న్యూఢిల్లీ, జనవరి 19 భారత రిపబ్లిక్ అధ్యక్షుడు 'మిస్టర్ ప్రెసిడెంట్' అని వ్యవహరించబడతాడని తెలియవచ్చినది

రాజప్రముఖులుమాత్రం, వారి బిరుదులకు భంగంరాదని యూ యన్ ప్రవేశపత్రం వాగ్దానం చేసినంగుర్లు హైనెస్ అన్న బిరుదుతోనే వ్యవహరించబడతారు రాష్ట్ర గవర్నర్లు ప్రస్తుతానికి ఎక్సలెన్సీ అలాగే వ్యవహరించబడతారు రాష్ట్ర ప్రధానులను చీఫ్ మినిస్టర్‌లని అంటారు

ఈ పేర్లమార్పు వ్యవహారం కాలక్రమేణా అభివృద్ధి కావాలని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది

## పోలీసులకు కమ్యూనిస్టులకూ సంఘర్షణ

విజయవాడ, జనవరి 18 నిన్న వేకువ ఝామునకు పూర్వము మునగాల ప్రాంతములలో పోలీసులకు కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణలలో, కొల్లు భద్రయ్య అను కమ్యూనిస్టుమరణించెనని తెలియుచున్నది

మునగాల పరగణాలోని శేకవాపురం దాపువగల సిధికొండవద్ద కొందరు సాయుధ కమ్యూనిస్టులు కాపలా తిరుగుచున్న పోలీసులపై కాల్పులు సాగించిరట. పోలీసులు తిరిగి కాల్పగా, భద్రయ్య మరణించెను భద్రయ్యకొరకై చాలా కాలమునుంచి పోలీసులు వెదుకుచున్నారు

ఈ ఘర్షణలో పోలీసులు, మూడు తోటాలుగల ఒక తుపాకి స్వాధీనపరచుకొనిరి (స్వ వి)

## "ఆసియా అభివృద్ధికి అమెరికా సహాయపడాలి"

### పత్రికాప్రతినిధులతో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి స్పెండర్ గోష్ఠి

న్యూఢిల్లీ, జనవరి 18 దక్షిణ, ఆగ్నేయాసియాల ఆర్థికాభ్యుదయం నిమిత్తం కామన్వెల్తు విదేశాంగ మంత్రులు ఆలోచించే పథకం విజయవంతంగా కొనసాగాలంటే అమెరికా సహాయం అవసరమని నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పి పి స్పెండర్ అన్నారు

ఆసియాదేశాల ఆర్థికాభివృద్ధి గురించి కొలంబోలో జరిగిన చర్చల ఫలితంగా కామన్వెల్తు విదేశాలకు కొన్ని శిఫార్సులు జరుగనున్నవి కామన్వెల్తు ప్రభుత్వాల ప్రతినిధులతో గూడిన ఒక సంఘం ఏర్పడాలన్నదికూడా ఒక శిఫార్సు ఈ సంఘం మొదటిసారి ఆస్ట్రేలియాలో సమావేశం కావాలని ఆస్ట్రేలియా ప్రతినిధులు కోరారు ఈ సమావేశం 2 నెలలలోగా జరగవచ్చునని దీనికి హాజరయే మంత్రుల వెంట ఆర్థిక నిపుణులుకూడా ఉంటారనీ నోయెల్ బేకర్ ఇక్కడ చెప్పుతున్నారు

ఈ అభివృద్ధి పథకం గురించి మాట్లాడుతూ స్పెండర్, కామన్వెల్తు దేశాలు ఎంతవరకు ఆత్మసహాయం, పరస్పర సహాయం చేయగలవో చూడాలనీ, ఎవరి అవసరాలేవో తెలిస్తేనేగానిఇతరులు ఏవిధంగా తోడ్పడగలిగినదీ తెలియదనీ, అందుచేత ఈ పథకాన్ని అన్ని ప్రభుత్వాలూ నిపుణుల సహాయంతో పరిశీలించవలసి ఉన్నదనీ, ఎథకాన్ని విజయవంతంగా కొనసాగించాలంటే అమెరికా సహాయం అవసరమనీ, అమెరికా సహాయం పొందడంవల్ల తమ ఆర్థికాభ్యుదయం మాత్రమే సాధ్యమవుతుంది కనుక అమెరికా సహాయం స్వీకరించడాని కెవరూ జంకనవసరంలేదనీ అన్నారు

ఇతర విషయాలను గురించి స్పెండర్ ఈ విధంగా చెప్పారు

ఆస్ట్రేలియా పెసిఫికు రక్షణ విషయమై ఆసక్తి లేకుండా ఉన్నది కాని ఇతర రాజ్యాల సహకారం అవసరం దీని ఎడయమై ఇంకా ఆస్ట్రేలియా ఇతరదేశాలకు నిస్పష్ట సూచనలుచేసి ఉండలేదు

### జపాను సంధి ఒడంబడిక

జపాను సంధి ఒడంబడిక సాధ్యమైనంత త్వరలో జరగాలని ఆస్ట్రేలియా వాంఛిస్తున్నది అందులో అగ్రపాత్రవహించే అధికారం ఆస్ట్రేలియా కున్నది జపాను యుద్ధశక్తి పునరుద్ధరణ కావడం ఆస్ట్రేలియా కిష్టంలేదు

### ఆస్ట్రేలియా శ్వేతవిధానం

ఆస్ట్రేలియాలో ఏపక్షం అధికారంలో ఉన్నా శ్వేత విధానం అమలు జరుగుతుంది అమెరికాలోలాగా కోటాపద్ధతిపై భారతీయులను వలస రానివ్వాలనే సంకల్పం ఆస్ట్రేలియాకు లేదు

## హైద్రాబాద్‌లో 103 గ్రామాల విలీనం

### వెల్లోడీగారి ఉత్తర్వు

హైద్రాబాదు, జనవరి 17 హైదరాబాదు సంస్థానంలోని 110 గ్రామాలను బొంబాయి, మద్రాసు రాష్ట్రములకు పరటాయించటానికి ఆ రాష్ట్రాల నుండి 103 గ్రామాలను పుచ్చుకోటానికి అవకాశం కలిగిస్తూ హైదరాబాదు ముఖ్యమంత్రి ఒక రెస్యులేషన్ జారీ చేశారు

క్రొత్త గ్రామాల ప్రజలకు సంస్థాన రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో హాల్గొనే హక్కు దీని ద్వారా కలుగుతున్నది విడిపోయే గ్రామాల ప్రజలకు ఆ హక్కు రద్దవుతున్నది

## రైళ్లలో రిజర్వేషన్

### అధికార ప్రకటన

మదరాసు, జనవరి 18 1, 2 తరగతి ప్రయాణీకులు మధ్యస్థితులనుండి బయలుదేరి ప్రయాణం చేయదలచినపుడు ఎం ఎస్ ఎం రైల్వేలో రిజర్వు చేయించుకొనుటకు టికెట్టుకొని దాని నెంబరు తెల్పుచు మూడురోజులు ముందుగ రైలు బయలుదేరు స్టేషను మాస్టరుకి దరఖాస్తు పంపినచో రిజర్వు చేయబడునని అధికారులు ప్రకటించుచున్నారు

## వాల్చంద్ హీరాచంద్ రాజీనామా

బొంబాయి, జనవరి 19 సింధియా నౌకా కంపెనీ స్థాపకుడూ, అప్పటినుంచీ డైరెక్టర్లలో ఒకరూ అయిన వాల్చంద్ హీరాచంద్‌గారు నేడు సంస్థ డైరెక్టర్ల సంఘాధ్యక్షుపదవికి రాజీనామా ఇచ్చారు

డి ఎం ఖటాల్‌గారు ఆయన స్థానంలో అధ్యక్షులైనారు

## రిపబ్లికు స్టాంపులు

మదరాసు, జనవరి 18 భారత రిపబ్లికు అవతరణ సందర్భమున పోస్టాఫీసులందు నాల్గురకాల క్రొత్త స్టాంపులుగల పుస్తకములు జనవరి 26 వ తేదీనుండి విక్రయింతురు 2 అ, 3½ అ 4 అ, 12 అ బిళ్లలు చక్కని పుస్తకంలో యిమిడి యుండును రూ 1-9 6 ఒక పుస్తకం 1 అ క్రొత్తస్టాంపులు అపుడే విక్రయమగుచున్నవి

అణాబిళ్లపై యిరువురు కళ్యాణ బాకాలు వూది నూతన రాజ్యాంగాన్ని రణ ప్రకటించుచున్నట్లు ముద్రించబడెను

## తూర్పు బెంగాల్ రైళ్లలో ఇండియా సరుకు రవాణాకారాదని పాకిస్థాన్ ఆంక్ష

### సరిహద్దువరకే టిక్కెట్లు ఇచ్చుకో వలసిందని భారతప్రభుత్వానికి లేఖ

న్యూఢిల్లీ, జనవరి 18 జనవరి 19 వ తేదీ అర్ధరాత్రి నుంచి తూ. బెంగాలు రైల్వేమీద భారతదేశపు సరుకు రవాణా చేయడానికి వీలులేదని పాకిస్థాన్ ప్రభుత్వం ఆంక్ష విధించింది

భారతదేశం నుంచి వచ్చే ప్రయాణీకులకు సరిహద్దు వరకే టిక్కెట్లు ఇవ్వవలెనుగాని సరిహద్దు నతిక్రమించి తూర్పు బెంగాలు లోపల ఉన్న స్టేషన్లకు టిక్కెట్లు ఇస్తే అని చెల్లవనీ, ప్రయాణీకులకే కాకుండా వారి సామానుకు అన్నిరకాల సరుకులకూ కూడా ఈ నియమం వర్తిస్తుందనీ చెబుతూ పాకిస్థాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఈ వేళ ఒకలేఖ పంపింది పాకిస్థాన్ విధించిన ఆంక్ష మూలంగా తూర్పు పాకిస్థాన్ సరిహద్దులో ఇండియాకు రావలసిన 1000 వాగన్లు అటకాయింపబడియున్నవని తెలుస్తున్నది ఈ వాగన్లను తక్షణమే విడుదల చేయవలసిందని కోరుతూ భారతప్రభుత్వం పాకిస్థాన్‌కు ప్రత్యుత్తరం వ్రాసింది

ఇండియాలోంచి పాకిస్థాన్‌లోని స్టేషన్లకు, పాకిస్థాన్‌లోనుంచి ఇండియాలోని స్టేషన్లకు ఎకాయకిన టిక్కెట్లు ఇవ్వకూడదని పాకిస్థాన్ చేసిన నిర్ణయం అంతరధిని వేళ ఒడంబడికకు విరద్ధం అని విషయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు

కలకత్తానుంచి తూర్పు పాకిస్థాన్‌కు రోజూ 80 వేలమంది ప్రయాణం చేస్తూ వుంటారు పాకిస్థాన్ ఉత్తర్వు ఇండియాలోని ముస్లిం జనాభాకు చాలా బాధకరంగా పరిణమించగలదు

ప్రయాణీకులు సరిహద్దువద్ద దిగి కొత్త మారకం రేటుప్రకారం డబ్బు చెల్లించి మళ్లీ టిక్కెట్లు కొనుక్కొని మరీ ప్రయాణం సాగించవలసి వుంటుంది

భారతప్రభుత్వం పాకిస్థాన్ స్టేట్ బాంకులో 10 లక్షల రూ ధరావతు

(2 వ పేజీ చూడుడు)

## చైనాలో పశ్చిమ రాజ్యాల సైనిక నివాసస్థలాలు

### హక్కు రద్దుచేస్తూ పెకింగ్ ప్రభుత్వ ప్రకటన

హాంకాంగ్, జనవరి 19 చైనాలో అమెరికా, ఫ్రాన్స్, హాలెండ్‌లు ఇంతవరకు సైనికనివాసభవనాలు కట్టుకున్న స్థలంమీద హక్కు రద్దుచేస్తూ పెకింగ్ ప్రభుత్వ సైనికాధికారసంఘం నేడు ప్రకటించినది

ఆ స్థలంమీదనున్న భవనాల విషయమై తరవాత ప్రకటన చేయగలుగుతుంది

అయితే రష్యా, బ్రిటన్‌లసైనికనివాస స్థలాల విషయమై నేటి ప్రకటన ప్రస్తావించలేదు

## ఆటంబాంబుల కంట్రోలుపై రష్యా అమెరికా విభేదాలు

న్యూయార్కు, జనవరి 18 ఆటంబాంబు కంట్రోల్ సమస్యపై, రష్యా అమెరికాలమధ్య యేర్పడిన విభేదాలు పరిష్కరించే యత్నంపై, స్టాలిన్‌ను కలుసుకొని మాట్లాడుటకు, జేవిడ్ లిలియన్‌థాల్ పూనుకొన్నాడట ఈ విషయం యివ్వాళ పత్రికలలో వెలువడింది జేవిడ్ లిలియన్‌థాల్ అమెరికా అణుశక్తి పరిశోధక సంఘాధ్యక్షుడు అధ్యక్షపదవినుంచి విరమించుకొంటున్నాడు అణుశక్తి పరిశోధక సంఘాధ్యక్ష పదవినుంచి జనవరి 1 న విరమించుకోవాలని లిలియన్‌థాల్ అనుకొన్నాడు కాని, అమెరికా హైడ్రోజన్ ఆటంబాంబును అమెరికా తయారు చేయకుండా నిరోధించేందుకుగాను అధ్యక్షపదవిలో ఉండుటనే నిశ్చయించుకొన్నాడని, "న్యూయార్కు వరల్డు టెలిగ్రాం 'సన్' పత్రికలు వ్రాసినవి

హైడ్రోజన్ ఆటంబాంబుకు నాగరక

(2-వ పేజి చూడుడు)




కూపర్
క్రూడ్ ఆయిల్
యింజనులు
ఇండియాలోతయారైనవి

హారిజాంటల్ కోల్డు స్టార్టింగ్
8 బి. హెచ్. పి. నుండి 64 బి. హెచ్ పి. వరకు అన్నిసైజులు:
వెంటనే డెలివరీకి దొరకును
మార్షల్, సన్సు అండ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్.,
మెకానికల్ యింజనీర్లు,
మార్షల్సు బిల్డింగ్, 9, సెకండ్ లైన్ బీచి, మదరాసు

## గంటల పంచాంగం

విరోధి సం॥ మాఘ శు॥ విదియ
1950 సం॥ జనవరి 20 శుక్రవారం
శు॥ విదియ ప 12 28 ధని రా 11-51 వర్జ్యం లేదు
శు॥ తదియ జనవరి 21 శనివారం
శు॥ తదియ ప 12-50 శత రా 1-11 వర్జ్యం ఉ 7 27 ల 9-8 వ

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ మాఘ శు॥ విదియ
శుక్రవారం

## తక్షణ కర్తవ్యము

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కొంత కాలమువరకు వాయిదా పడినది కనుక, రాష్ట్రము ఏర్పడే లోపున తమ ఇంటిని చక్కబెట్టుకొనుటకు అవకాశము లభించినది 1950 జనవరి 26 లోపుగ రాష్ట్రమును పొందుటకు అవకాశము ఉండియు, ఆయవకాశమును వినియోగించుకొనలేకపోవుటకు ఆంధ్ర నాయకులలో ఏకమత్యము లేకపోవుటే కారణము. రాష్ట్రకాంగ్రెస్ రాజకీయములు ఎంత అధ్వాన్నస్థితియందున్నది కాంగ్రెసు అర్హతా సభ్యుల చేర్పించుటలో ప్రబలిన అవినీతి, అనుసరింపబడుచున్న అసభ్య మార్గములు, అందుపై బహిరంగముగ జరుగుచున్న విమర్శ, ప్రతి విమర్శలు, వెల్లడిచేయుచున్నవి రాష్ట్రమున కాంగ్రెసు ప్రతిష్ఠ శిథిలావస్థయందున్నది. సంస్థను రద్దుచేసినగాని వెనుకటి ప్రతిష్ఠను తిరిగి సంపాదించుట సాధ్యముగాదా యను భయ,సందేహములు కల్గుచున్నవి ప్రజాసేవాతత్పరత కాంగ్రెసువాదులందు క్రమముగ అంతరించిపోవుచున్నది. అధికార స్థానముల నాక్రమించుటెట్లు? స్వాధీనములో నున్న స్థానములను సంరక్షించుకొనుట ఎట్లు? ఈ ప్రశ్నలే మన నాయకుల కలవరపెట్టుచున్నవి ప్రస్తుతము ప్రతి పక్షముగ నున్నవారు అధికారమును సంపాదించుటకు ప్రయత్నించుట సహజము నేడు అధికారమునందున్నవారు ఆ యధికారమును నిలుపుకొనుటకు తాపత్రయపడుట స్వాభావికము

ఈ రెంటి సంఘర్షణల ఫలితముగనే ఆంధ్రరాష్ట్రము అడుగువడిపోయినది నూత్న ఆంధ్ర రాష్ట్రమున ఏవర్గము అధికారమునకు రావలెనను సమస్య, రాష్ట్ర నిర్మాణ సమస్యకంటె ప్రధానమైనందువలన 1950 జనవరి 26 లోపున రాష్ట్రము రావలెనని కొందరు, అవసరము లేదని మరికొందరు అభిప్రాయ పడి తదనుగుణముగ వ్యవహరించిరి తత్ఫలితముగ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య తిరిగి మొదటికి వచ్చినది రాష్ట్ర నిర్మాణమునకు నాయకత్రయ నివేదిక విధించిన షరతులన్నియు పాటింపబడినవా లేదా యను మీమాంస తిరిగి ప్రారంభమైనది

కాంగ్రెసు కార్యవర్గము ఆంధ్ర రాష్ట్రమును నూత్న రాజ్యాంగము వందలి మొదటి షెడ్యూలులో చేర్చుటకు విలుగా శీఘ్ర చర్యలు తీసుకొనవలసినదిగా కేంద్ర ప్రభుత్వమునకు సూచించినపుడె, నాయకత్రయ నివేదిక షరతులు పాటింపబడినట్లు ధ్రువపడినది నవంబరు 16 వ తేదీ కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం ప్రకారం ఆంధ్రరాష్ట్ర నిర్మాణబాధ్యత పూర్తిగ కేంద్ర ప్రభుత్వముదై యున్నది కేంద్ర ప్రభుత్వమే 1950 జనవరి 26 లోపున ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు అవసరమైన చర్యలు తీసుకొనవలసియుండెను. కాని విభజన సంఘనివేదిక బట్టి ఏర్పడు రాష్ట్రము స్వయంసమృద్ధము కాగల యవకాశము లేనందున, ఆ నివేదికాంశములపై ఆంధ్రనాయకులలో తీవ్రమైన భేదాభిప్రాయము లున్నందున కేంద్రప్రభుత్వము మొదట సంకల్పించినట్లు 1950 జనవరి 26 లోపున ఆంధ్రరాష్ట్ర మేర్పడుటకు అవసరమైన చర్యలు తీసుకొనలేకుండెను. ఈ రాష్ట్రనిర్మాణము వాయిదా పడుట కేంద్ర ప్రభుత్వ అభిమతమునకు అనుగుణముగనే యుండవచ్చును కాని వారి యభిమతము సిద్ధించుటకు ఆంధ్రనాయకుల విభేదము లే దోహదము చేసెను

విభజనసంఘ నివేదిక పూర్తియై దాదాపు ఇరువదిరోజు లైనను ఇంతవరకు విభజనసంఘము వందలి ఆంధ్రసభ్యులు రాష్ట్రరాజధాని 'పేరు' తెలుపలేకుండిరి, అది అప్రధానమని వారు భావించి యుండవచ్చును. అట్లయిన అంత అప్రధాన విషయముపైన కూడ ఏకాభిప్రాయము కుదరకపోవుట మరింత శోచనీయము,

రాష్ట్రమునందలి రాజకీయ కక్షులు పరిష్కారమై భిన్నవర్గములు ఏకమైనగాని ఆంధ్ర రాష్ట్రము ఏర్పడదు. కొందరు ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణమునకు కృషిచేయుచుండిన, ఇతరులు తమకు పరిస్థితులు అనుకూలించు వరకు రాష్ట్రనిర్మాణము వాయిదా పడుటకు ప్రయత్నించుచుండిరి

చీటికి, మాటికి కాంగ్రెసు అధిష్ఠానవర్గము వద్దకు రాయబారములు వెళ్లు విధానమును మానుకొనినగాని రాష్ట్ర రాజకీయములు ఒకదారికిరావు ఈ రాయబారములవలన ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారము కాలేదు. అసలు సమస్యలు క్లిష్టమైనవి, ప్రతి స్వల్పవిషయముపైన పైవారివద్దకు పోయి ఒకరిపై నొకరు ఫిర్యాదులు చేసుకొనుటవలన ఎవరిపైన నను కేంద్ర నాయకులకు గౌరవము లేకుండ పోవుచున్నది. అదే నేటి రాష్ట్రదుస్థితికి కారణము రాష్ట్రము వాయిదా పడుటకు ముఖ్య హేతువు ఈ దుస్థితి తొలగినగాని మనకు ప్రత్యేక రాష్ట్రము లభింపదు.

## బళ్లారిజిల్లాను ఆంధ్ర రాష్ట్రంలోనే వుంచాలి

న్యూఢిల్లీ, జనవరి 18 బళ్ళారి జిల్లా ఆంధ్రుల తరఫున, శ్రీ కె, రామచంద్ర శాస్త్రిగారి నాయకత్వం క్రింద రాయబార వర్గమొకటి, సర్దార్ పటేలును సందర్శించారు వారు సమర్పించిన విజ్ఞప్తి లో ఇలా తెలియజేశారు

"కన్నడులు మా ప్రాంతాన్ని తమ భాషా ప్రాంతంగా మార్చుటానికి యెన్నో కృత్రిమమైన పద్ధతులు అనుసరించారు లాభంలేక పోయింది జిల్లా పర్యవేక్షణ తెలుగు భాషేతరుల భాషగా వ్యాప్తి లోవుంది ఆర్థికశాస్త్రమూ కూడా యీ ప్రజలకు తెలుగు దేశంతో సాన్నిహిత్యం వుందిగాని కర్నాటకులతో సంబంధంలేదు ఆందుచేత బళ్ళారి జిల్లాను యావత్తూ రానున్న ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలి, అలా చేర్చక ఈ ప్రాంతాలను మద్రాసు రాష్ట్రంలోనే వుంచి వేసినట్లయితే జాంతవకక్ష ముందుకు పొగిన వ్యవసాయక ప్రాజెక్టులూ, హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులూ యింతటితో నిలిచి పోయే ప్రమాదం వుంది" అని తెలియజేశారు

సర్దార్ పటేలుగారిని కలుసుకొనే పూర్వమే ఈ రాయబార వర్గం వారు రాష్ట్రపతి పట్టాభి సీతా రామయ్యగారిని కూడా సందర్శించారు.

## కాందిశీకుల ఆస్తిసమస్య

### పాకిస్తాన్ వింతధోరణి

### భారతప్రభుత్వ పునరుద్ధరణశాఖ విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 18 కాందిశీకుల ఆస్తివిషయమై పాకిస్తాన్ అవలంబిస్తున్న వింతవైఖరిని విమర్శిస్తూ భారతప్రభుత్వ పునరుద్ధరణశాఖ నేడిచ్చిన ఒక ప్రకటన చేసింది —

కాందిశీకుల స్థిరాస్తివిక్రయములనూ, బదిలీలనూ నిషేధిస్తూ 1949 జూలై 26 వ తేదీన గవర్నరు జనరలు జారీచేసిన ఆర్డినెన్సును పాకిస్తాన్ ప్రభుత్వం కాలదోషం పట్టి పోనిచ్చిందని బెలూచిస్తాన్‌లో మాత్రం ఈ ఆర్డినెన్సు అవధి మరి రెండు నెలలపాటు పొంచబడినదనీ చెబుతూ ఇటీవల పత్రికలలో ప్రకటితమైన ఒక వార్తను భారతప్రభుత్వం గమనించింది కాని ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వపు నైజత్ గమనికపడడంగాని అధికారరీత్యా పాకిస్తాన్‌వద్దనుంచి వర్తమానంరావడం గాని ఇంతవరకు జరగలేదు, పత్రికలలో ప్రకటితమైన ఈ వార్త దురభిప్రాయాలకు ఎడం ఇవ్వవచ్చునుగనుక భారతప్రభుత్వం ఈ విషయంలో తనవైఖరిని అపరిమిగ్ధంగా స్పష్టీకరించగోరుతున్నది

కాందిశీకుల ఆస్తిసమస్యను ప్రభుత్వ స్థాయిలో పరిశీలించి పరిష్కరించవలెనని భారతప్రభుత్వం మొదట్నుంచీ అభిప్రాయపడుతూ ఉన్నది కాని పాకిస్తాన్ ప్రభుత్వం దీనికి తీవ్రమైన విముఖత్వం ప్రదర్శిస్తూ వచ్చినందున భారతప్రభుత్వం చేసినప్రయత్నాలన్నీ విఫలమైనవి చివరికి ఏలాగో 1949 జనవరిలో ఈ విషయమై పరిమితమైన ఒడంబడిక పాకిస్తాన్ ప్రభుత్వంతో భారతదేశం పాల్గొంచగల్గింది ఉభయదేశాల కాందిశీకులు నగరాలలో వున్న తమ స్థిరాస్తులను ఒకరికొకరు విక్రయించుకోవచ్చునని భేదాభిప్రాయాలు పరిష్కరించుకోవచ్చునని, ఈ ఒడంబడికలో ఖరారుచేసుకోడం అయినది కాందిశీకుల వ్యవసాయభూముల విషయంలో ఏ విధమైన ఒడంబడిక చేసుకోడానికి పాకిస్తాన్ ప్రభుత్వం సమ్మతించలేదు. భారతప్రభుత్వం 1949 జనవరిలో చేసుకున్న పై ఒడంబడికను త్రికరణ శుద్ధిగా ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించింది అయితే ఒడంబడికలో ఎంతజరిగినా వున్న కొన్ని లోటుపాట్లను బట్టీ, పాకిస్తాన్ ప్రభుత్వం ప్రదర్శించిన అవకతవకలవైఖరివల్ల ఆస్తి విక్రయాలు పరటాలా అనుకున్నంత పాపిగా జరగలేదు పాకిస్తాన్ ప్రభుత్వం ఒడంబడికకు ప్రతికూలంగా చేసిన కొన్ని చర్యలు ఈ సందర్భంలో పేర్కొనవలసి వున్నది

ఒకటి, సింధులో "కాందిశీకుల ఆస్తి సంరక్షకుణ్ణి" నియమించడంలో విపరీతమైన కాలవిలంబనం చెయ్యడం, ఈ సంరక్షకుని అనుమతిలేనిదే ఆస్తి విక్రయాలు గాని, పరటాలు గాని జరపడానికి వీలులేదు కనుక ఒడంబడికను అక్కడ అసలు జరపడానికే చాలాకాలం వరకూ వీలులేక పోయింది

రెండు, ఆదాయపు పన్నును మదింపు చేయడంలో ఒక పద్ధతి అంటూ లేకపోవడం, మూడు, కాందిశీకులమీద పెట్టుబడి లాభాలపన్నును విధించకూడదని అంతరార్థ నిషేధ కమిషన్ శిఫార్సుచేసినా, పాకిస్తాన్ ప్రభుత్వం కాదని పన్ను విధించడం వాటిలో, కాందిశీకులు లోపలకు బాకీ పడియున్న మొత్తాలను త్వరగా లెక్కకట్టి తేల్చకపోవడం అయిదు, పాకిస్తానుకు పనిమీద వెళ్లగోరుతున్న భారతీయులను కూడా రానివ్వకుండా అవరోధాలు కల్పించడం

ఈ అవరోధాలమూలంగా, కరాచీ ఒడంబడిక జరిగిన మొదటి 6 నెలల వ్యవధిలో ఆస్తివిక్రయాలు పరటాలు రెండు డజన్లకన్న ఎక్కువ జరగలేదు ఇంతలో పాకిస్తాన్ ప్రభుత్వపు ఆర్డినెన్సు వచ్చి, ఈ విక్రయాలు పరటాలు అసలే ఆగిపోవలసివచ్చింది ఈ విక్రయాల సంఖ్య బహు తిక్కువ అవడమేగాకుండా, ఈ జరిగిన కొనసిన ఆస్తులు పాకిస్తాన్‌లోని కొన్ని ప్రధాన నగరములలోనే జరిగినవి అంతేగాకుండా, పాకిస్తాన్ ప్రభుత్వం కాందిశీకుల పునర్వ్యవస్థీకరణ విషయమై చేసుకున్న ఒడంబడికను త్రికరణ శుద్ధిగా ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించింది అయితే ఒడంబడికలో ఎంతజరిగినా వున్న కొన్ని లోటుపాట్లను బట్టీ, పాకిస్తాన్ ప్రభుత్వం ప్రదర్శించిన అవకతవకలవైఖరివల్ల ఆస్తి విక్రయాలు పరటాలు అనుకున్నంత పాపిగా జరగలేదు పాకిస్తాన్ ప్రభుత్వం ఒడంబడికకు ప్రతికూలంగా చేసిన కొన్ని చర్యలు ఈ సందర్భంలో పేర్కొనవలసి వున్నది

ఒకటి, పంజాబులో "కాందిశీకుల ఆస్తి సంరక్షకుణ్ణి" నియమించడంలో విపరీతమైన కాలవిలంబనం చెయ్యడం, ఈ సంరక్షకుని అనుమతిలేనిదే ఆస్తి విక్రయాలు గాని, పరటాలు గాని జరపడానికి వీలులేదు కనుక ఒడంబడికను అక్కడ అసలు జరపడానికే చాలాకాలం వరకూ వీలులేక పోయింది

రెండు, ఆదాయపు పన్నును మదింపు చేయడంలో ఒక పద్ధతి అంటూ లేకపోవడం, మూడు, కాందిశీకులమీద పెట్టుబడి లాభాలపన్నును విధించకూడదని అంతరార్థ నిషేధ కమిషన్ శిఫార్సుచేసినా, పాకిస్తాన్ ప్రభుత్వం కాదని పన్ను విధించడం వాటిలో, కాందిశీకులు లోపలకు బాకీ పడియున్న మొత్తాలను త్వరగా లెక్కకట్టి తేల్చకపోవడం అయిదు, పాకిస్తానుకు పనిమీద వెళ్లగోరుతున్న భారతీయులను కూడా రానివ్వకుండా అవరోధాలు కల్పించడం

ఈ అవరోధాలమూలంగా, కరాచీ ఒడంబడిక జరిగిన మొదటి 6 నెలల వ్యవధిలో ఆస్తివిక్రయాలు పరటాలు రెండు డజన్లకన్న ఎక్కువ జరగలేదు ఇంతలో పాకిస్తాన్ ప్రభుత్వపు ఆర్డినెన్సు వచ్చి, ఈ విక్రయాలు పరటాలు అసలే ఆగిపోవలసివచ్చింది ఈ విక్రయాల సంఖ్య బహు తిక్కువ అవడమేగాకుండా, ఈ జరిగిన కొనసిన ఆస్తులు పాకిస్తాన్‌లోని కొన్ని ప్రధాన నగరములలోనే జరిగినవి అంతేగాకుండా, పాకిస్తాన్ ప్రభుత్వం కాందిశీకుల పునర్వ్యవస్థీకరణ విషయమై చేసుకున్న ఒడంబడికను గానీ, కాందిశీకుల వ్యవసాయభూముల విక్రయాలను ఒకరికొకరు తెలియజేసుకోవాలనీ, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఆస్తులకు న్యాయమైన అద్దెలు ఇవ్వాలనీ, లేకపోతే తగిన పరిహారం ఇచ్చి కొనుక్కోవాలనీ చేసుకున్న ఖరారులుగానీ పాటించలేదు

అందుచేత ఈ పూర్వానుభవం దృష్ట్యా, ఆస్తివిక్రయములను పరటాలను నిషేధిస్తూ జూలై 26 వ చేసిన ఆర్డినెన్సు రద్దుఅయినంత మాత్రాన పరిస్థితి బాగుపడుతుందని ఆశించడానికి ఆధారం ఏమీ కనిపించడములేదు ధనాఢ్యులైన పలుకుబడిగల కొద్దిమంది వ్యక్తులకు ఇదివీమైనా లాభిస్తే లాభించవచ్చును, సామాన్య ప్రజానీకానికిమాత్రం ఆస్తి పరటాలకు విక్రయాలకు జాత్తగా అవకాశం ఏమీ కలగదనే పూర్వానుభవాన్ని బట్టి తోస్తుంది

కాందిశీకుల ఆస్తి సమస్యను ప్రభుత్వ స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తాము మొదటచేసిన ప్రతిపాదన ఉత్తమమైనదని భారతప్రభుత్వం ఇప్పటికీ అభిప్రాయపడుతున్నది ఉభయదేశాల ప్రభుత్వాలు కాందిశీకుల ఆస్తులను పరస్పరమైన ధరలకు లెక్కకట్టగలవనీ, ఎవరిదేశంలో ఉన్న ఆస్తులు పెద్దవైతే వారు రెండవ దేశానికి పెచ్చుమొత్తాన్ని మువరా ఇచ్చివేయాలని భారతప్రభుత్వం చేసిన సూచన ఇప్పటికీ ఆచరణయోగ్యంగానే కనిపిస్తున్నది పూర్వం ఒకసారి ప్రయత్నించి నిరుపయోగమని తేల్చుకున్న పంథాను తిరిగి చెళ్ళడానికి భారతప్రభుత్వం సమ్మతించజాలదు

## రిజర్వుబ్యాంకు ఆస్తులలో పాకిస్తాన్ వాటా

### లియాకతాలీ ప్రకటన

### ఢిల్లీవర్గాల ఆశ్చర్యం

న్యూఢిల్లీ, జనవరి 18 రిజర్వుబ్యాంకు ఆస్తులపంపకంగురించీ, స్టెర్లింగునిల్వలలో తమకు రావలసినవాటాగురించీ పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ చేసినప్రకటన ఆశ్చర్యకరంగా ఉన్నదని విషయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు

రిజర్వుబ్యాంకు ఆస్తులలోనుండి పాకిస్తాన్‌కు రావలసినవాటాలో అధికభాగం ఇదివరకే పాకిస్తాన్ స్టేటుబ్యాంకుకు బదిలీచేయబడినది తక్కినదాన్ని ఏవిధంగా పైకి తీయించాలి అన్నవిషయమై జటిలప్రశ్న ఏర్పడింది కాని లేకపోతే ఇది చాల తీవ్రసమస్యే అయేది

### సరిహద్దులవద్ద ఏర్పాట్లు

కలకత్తా, జనవరి 18 జనవరి 19 వ తేదీ అర్ధరాత్రినుంచి తూర్పు బెంగాలు వైపు భారతదేశంలోని స్టేషన్లకు నూటికి టికెట్టులు ఇవ్వడం మానివేయడంతో ఇ ఐ ఆర్ వాళ్ళుకూడా తూర్పు బెంగాలు స్టేషన్లకు నేరుగా టికెట్టులుఇవ్వడం మానివేశారు సరిహద్దువద్ద ఇండియాకు వస్తున్న ప్రయాణీకులకు ఇబ్బందికలుగకుండా చేయడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది

## అటం కంట్రోల్‌పై వివాదాలు

1-వ పేజీ తరువాయి

ప్రపంచాన్ని సమూలంగా నాశనం చేయగల శక్తి ఉంటుందని, అందువల్ల మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొని అటంబాంబుల కంట్రోలు విషయమై ఒక ఒడంబడిక కుదుర్చుకోవడం మంచిదని, ట్రూమన్‌కు విలియెన్హాల్ చెప్పాడని యీ పత్రికలు తెలియజేసినవి

స్టాలిన్‌ను కలుసుకొనుటకు ట్రూమన్ అంగీకరించినా సే, తానే మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొని ఒక ఒప్పందం కుదుర్చుకొని వస్తానని విలియెన్హాల్ ట్రూమన్ అధ్యక్షునికి చెప్పాడట విశ్వంసక క్రియలో అటంబాంబులన్నా వెయ్యి రెట్లు శక్తి వంతమైన హైడ్రోజన్ బాంబులను ఉత్పత్తిచేయడమూ లేదా అనే ప్రశ్నపై, ట్రూమన్ అధ్యక్షుడు కొట్టి వాళ్లలో ఒక నిర్ణయానికి వస్తాడని తెలుస్తున్నది అటంబాంబులఉత్పత్తినిలిపివేసి యిప్పుడు నిల్వ చేసిఉన్న అటంబాంబులను నాశనం చేయాలని, విలియెన్హాల్ వాదం

## 'ప్లానింగ్ కమిటీ' స్థాపన అవసరం

(1-వ పేజీ తరువాయి)

సమగ్ర, సర్వతోముఖ సహకారం సాధించుట.

### తీర్మానసారం

దేశంలోని ఆర్థిక పరిస్థితిని గురించి కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ఈ కింది తీర్మానంచేశారు

"సాంఘిక న్యాయమూ, అభ్యుదయమూ కోరే ప్రజలఆశయసిద్ధికి ప్లానింగు అవసరమని గుర్తించడంవల్ల 1938 లో జాతీయ ప్లానింగు కమిటీ నెలకొల్పబడింది అప్పటి రాజకీయ పరిస్థితులవలన ఏర్పడిన అవాంతరాల ముఖ్య ఫలితాన్ని గురించి ప్రజలకు తెలియడానికీ, దోహదం చేయడానికీ ఈకమిటీ విశేషకృషిచేసింది

"సాంఘిక, ఆర్థిక ప్రణాళికలు సహాయంలేకుండా ఈనాటి భీతిత పరిస్థితులలో ఏ దేశంకూడా విజయవంతంగా పరిపాలన ప్రజలకు తృప్తికరంగా సాగించజాలదు ద్వితీయ ప్రపంచ సంగ్రామం కలిగించిన నష్టంవల్లా స్వాతంత్ర్యంతోబాటు జరిగిన దేశ విభజనను పురస్కరించుకొని కలిగిన ఆర్థిక, రాజకీయ పరిణామాలవల్లా, ఇండియాలోనూ, ప్రపంచ మంతటాకూడా క్రమంగా ఆర్థిక పరిస్థితి క్షీణించడంవల్లా ఇండియాలో విస్తృతమైన పథకం ఏర్పరచడం అత్యవసరమయింది

"ఈ దేశంలో ప్లానింగు కమిటీ నిర్వర్తించవలసిన విధులేవో ఇదివరకే స్వాతంత్ర్య సమర విధానంవల్ల నిరూపించబడినవి ప్రజాస్వాతంత్ర్యంయొక్క ఆర్థిక స్వరూపం స్థూలంగా కాంగ్రెసుప్రణాళికలలోనూ, తీర్మానాలలోనూ, మహాత్మా గాంధీ తదితర కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనలలోనూ, కాంగ్రెసు యొక్క ఆర్థిక కార్యక్రమంలోనూ వ్యక్తీకరించబడింది

"దేశస్వాతంత్ర్యానికి దారితీసిన అహింసాయుత స్వాతంత్ర్యంయొక్క అన్ని దశలలోనూ భారతీయులు దేశంలో దారిద్ర్యమూ, నిరుద్యోగమూ, అజ్ఞానమూ అసమతా దోషిడీ లేకుండా చేయబడుతుందనీ, ప్రజలు తమ శక్తుల కనుగుణమైన ఫలము సంపాదించుకొని, జీవితావసరాలు లభ్యం చేసుకొని గౌరవంగా జీవించగలగు తారనీ కలలుకన్నారు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించడంతో, కాంగ్రెసు తాను గైకొన్న ప్రమాణాలు పాలించి ప్రజల ఉత్సాహాకాంక్షలను పూర్తిగా కూడగట్టి న్యాయమైన, అభ్యుదయయుతమైన సాంఘిక వ్యవస్థ స్థాపించడానికి అనుకూలమైన చర్యలు తీసుకోవలసి అవసరం ఏర్పడింది

"భారతప్రజలు ఇటీవల ఆమోదించిన రాజ్యాంగంలోని పరిపాలనా విధానసూత్రాలకూ, ఏర్పడవలసిన సాంఘిక ఆర్థిక వ్యవస్థకూ సంబంధమున్నది, ఆ వ్యవస్థను పాడుచేసే చర్యలను ప్లానింగు అధికారులు నిర్వచించాలి

"కాంగ్రెసు ప్రకటనలు న్నూ రాజ్యాంగంలోని పరిపాలనా విధానసూత్రాలనూ, శీఘ్రమైనంత త్వరలో సఫలం కాగలందులకై ఇండియా ప్రభుత్వం వారు కాసవ బద్ధంగా ప్లానింగు కమిషను ఏర్పరచాలి

"ప్లానింగు కమిషనులో కొద్ది మంది సభ్యులుండాలి వీరు నిర్దిష్ట శాఖకు యొక్క ఆశయాలకు అనుకూలించే దృక్పథాలు కలవారై ఉండాలి వారికి దేశయొక్క పాలన సాంఘిక రాజకీయ ఆర్థిక అవసరాలకు గురించీ, పరిస్థితులను గురించీ పూర్తిగా తెలిసి ఉండాలి

"కమిషను సరిగా పని నిర్వహించడానికి అవసరమైన వివరాలూ, సలహాలు ఇవ్వడానికిగాను అనేక ప్రణాళిక సంఘాలు ఏర్పడవలసిన కమిషనుకంటె ఒకవిధంగా కొద్దిమంది సభ్యులుండాలి వీరు ప్రజల ప్రయోజనాలకు కృషిచేయడానికి ఉత్సాహపడుతూ ఉండాలి

"భారతదేశంలోని అంక, అర్థబలాలు సరిగా వినియోగపరచి, సాంకేతిక విద్యద్వారానూ, శీక్షణద్వారానూ ప్రజల ప్రజ్ఞానీ ఉత్పత్తిశక్తినీ పెంచాలి

"4. జీవిత ప్రమాణాలకు గాని జీవితయొక్క అంతరంగ, బహిరంగ భద్రతకు గాని నష్టంరాకుండా దేశీయ స్వయం సమృద్ధే ప్రాంతీయ సమృద్ధి సాధ్యం కావడానికి ఆత్మం జరగాలి"

"ప్లానింగు కమిషనుకారు ఈ విధి విధులు నిర్వర్తించాలి (1) దేశంలో వస్తుసాధన సంపత్తినీ, అవసరాలనూ సమగ్రంగా అంచనా కట్టుట (2) అవసరాలకు అనుగుణంగా నిర్ణయించి, జాతీయాదాయపు విభజన సరిగాసాగించి, పథకంయొక్క ఆశయాలు సత్వరం గా సమగ్రంగానూ సాధ్యమయ్యేలాగు అవసరాల మూర్తులు బట్టి శీఘ్రాయిమూర్తుట (3) దేశంయొక్క ఆర్థికాభివృద్ధిని కొన్ని దశలుగా విభజించి ఒక్కొక్కదశ ఎంతకాలం పట్టేదీ నిరయించి, ప్రతిదశకు అవసరమైన దోహదాన్ని చేయుట

(4) పథకాన్ని తయారు చేయడంలోనూ అమలు జరపడంలోనూ సమగ్ర సర్వతోముఖ సహకారం సాధించుటకు కమిషను చేయవలసిన ఏర్పాట్లు

ప్రస్తుత దేశావసరాలనూ పరిస్థితులనూ ఎదుర్కొనే ఆర్థికచిక్కులనూ బట్టి కింది ప్రయోజనాలనిమిత్తం కమిషను వెంటనే ఏర్పాట్లు చేయాలి (1) వాడు వస్తువులకొరకు మనదేశం ఇతరదేశాలనూ సాధ్యమైనంత తక్కువగా ఆధారపడాలి (2) విలాసవస్తువులు మొదలుగాగల వస్తువుల దిగుమతులు తగ్గుకావాలి (3) అవసరవస్తువుల ఉత్పత్తి శీఘ్రంగా అధికంగా సాగడానికిగాను యంత్రసామగ్రి త్వరలో సంపాదించాలి (4) సాధ్యమైనంతత్వరలో అవసరధాన్యాలు ముడిపదార్థాలు ఇతర ప్రధాన వస్తువుల ఉత్పత్తి పూర్తిగా పెంచాలి (5) దేశ సౌభాగ్యానికీ అభ్యుదయానికీ తోడ్పడగల నీటిపనులూ, విద్యుదుత్పత్తి గా ప్రాజెక్టు నిర్మాణం జరిగించాలి"

కాంగ్రెసు వర్కింగుకమిటీవారు తమ ఉదయానికి తిరిగి సమావేశమౌతారు

## తుపానునిధి

ఆంధ్ర తుపాను సహాయనిధికి పారిశ్రామికుల సంఘంవారి వనుము 1 తేదీవరకు రూ 5304 అయినది ఎల్ బి ప్రసాదుగారు రూ 1116 యిచ్చిరి

## కాంగ్రెసు అర్హసభ్యుల జాబితాలు

### జిల్లా కాంగ్రెస్ తిరస్కార వైఖరిపై రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

తెనాలి, జనవరి 18 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి ఇలా ప్రకటిస్తున్నారు

"గుంటూరు జిల్లా కాంగ్రెసు ప్రదర్శించే తిరస్కార వైఖరి ఫలితంగా అర్హసభ్యుల జాబితాలను కేంద్రీకరించటం గుంటూరు జిల్లాలో సాధ్యం కాలేదు జాబితాలను కేంద్రీకరించాలని రాష్ట్ర కాంగ్రెసు చేసిన ఆదేశాలను తృణీకరించి జిల్లా కాంగ్రెసు తమ జాబితాలను వేరే ప్రకటించింది అందుచేత రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయమునకు చేరిన పత్రాల ప్రకారం రాష్ట్ర కాంగ్రెసు జాబితాలను తియూరు చేసి వాటిని ప్రకటించవలసి వచ్చింది.

జాబితాల పత్రాలు జిల్లా కాంగ్రెసుకు అందవెయ్యాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా, జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో బాధ్యతాయుత వ్యక్తి ఎవరూ కనిపించకపోవటం మూలాన మా ఆఫీసు కార్యదర్శి అలా చేయలేక పోయాడు. కనుక ఇప్పటి వరకూ జాబితాలు అందనివాటన్నీ కాంగ్రెసు కమిటీలు రాష్ట్ర కమిటీ కార్యాలయానికి వెళ్లి తమ తాలూకా జాబితా పత్రాలను తీసుకోవలెననీ, దానిని తమ కార్యాలయంలో ప్రకటించవలెననీ, ఆ విధంగా సరియైన గడువులోపల, అనగా, జనవరి 20 లోపల తెనాలి తాలూకా కాంగ్రెసు ఆఫీసులో గల అర్హతా నిర్ణయ సంఘమువద్ద అభ్యంతరాలను, దరఖాస్తులను సమోదుచేయించుకొనుటకు ప్రజలకు వీలుకలిగించాలనీ కోరుతున్నాము"

జాబితాల పత్రాలు జిల్లా కాంగ్రెసు తమకు ఇవ్వటంలేదనీ, ప్రజలు అభ్యంతరములను, దరఖాస్తులు పెట్టుటానికుటకు వీలు కలిగించకూడదనే ఉద్దేశ్యమే దీనికి కారణమనీ తాలూకా కాంగ్రెసులు ఫిర్యాదు చేస్తున్నవి తాలూకా కాంగ్రెసులకు జాబితాలను వెంటనే సప్లయి చేయకలిగినదని జిల్లా కాంగ్రెసుకు సలహా యిస్తున్నాము.

జిల్లా కాంగ్రెసు తయారుచేసిన జాబితా రాష్ట్ర కాంగ్రెసు ఆఫీసులో ప్రకటితమైనది కనుక అక్కడికి ప్రజలు వచ్చి చూడవచ్చునని తెలుపుచున్నాము"

### అర్హసభ్యత్వ జాబితాలు చేరలేదు

తెనాలి, జనవరి 19 అర్హ సభ్యుల జాబితాలను తమ కార్యాలయంలో ప్రకటించామనీ, నకళ్లను ఆయా తాలూకా, పట్టణ కాంగ్రెసు కమిటీలకు పంపించామనీ నిన్నటి ఆంధ్రపత్రికలో గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటించారు తెనాలి తాలూకా, పట్టణ కాంగ్రెసు కమిటీలకు ఎట్టిజాబితాలు చేరలేదు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పై కమిటీల అధ్యక్షులకు వాటిని చూపించనుకూడా లేదు, అని జాస్తి బసవపున్నయ్యగారు వ్రాస్తున్నారు

### తూ॥ కృ॥ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల రాజీనామా?

బందరు, జనవరి 19 తూర్పు కృష్ణా కాంగ్రెసు అధ్యక్షుడు మాగంటి అంకినీడు, కార్యదర్శియే లేశ్వరపు కృష్ణమూర్తి గార్ల మీద, జాయింటు కార్యదర్శిమీద 40 మంది సభ్యులు విశ్వాసరాహిత్య ప్రతిపాదన నోటీసును జారీచేసిన తరువాత, పై ముగ్గురు రాజీనామాలిచ్చారని ప్రతిపాదనలో పాల్గొంటున్న ఒక బాధ్యతాయుతసభ్యుడు చెబుతున్నారు తూర్పు కృష్ణా కాంగ్రెసు ఆఫీసు కార్యదర్శిని, మేనేజరును, ఈ విషయం కనుక్కోగా తనుకేమీ తెలియదన్నారు స్వ, వి

## మదరాసు న్యాయమూర్తుల జీతాల తగ్గింపు

చెన్నపట్నం, జనవరి 19 మద్రాసు హైకోర్టుజడ్జీలలో గ్రామీణులు, న్యాయవాదులకార్లు తప్ప తక్కినవారందరు నెలకు రూ 500, ప్రధాన న్యాయమూర్తి రూ 750 లు 1950 జనవరినుండి తగ్గించుకొనుటకు నిశ్చయించిరి

### జీతాలకోతద్వారా దాచుకొనుట

రూ 250 నుండి రూ 3000 వరకు జీతాలు పొందుతున్న ప్రభుత్వోద్యోగులందరు ప్రావిడెంటు 1½ అణానుండి 3 అణాల వరకు ప్రావిడెంటు ఫండుకి నిర్బంధంగా చందాలుచేర్చి 1952 ఫిబ్రవరివరకు డబ్బు మినహాయించాలనుకొనుట నియమము, కార్పొరేషను, మునిసిపలుసంఘాలు జిల్లాబోర్డు ఉద్యోగులందరికీకూడ వెంటనే వర్తింపజేయబడునని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసి

## ఆయుర్వేదాభివృద్ధికి ప్రోత్సాహం

### ప్రచారం ముఖ్యమన్న మంత్రి శ్రీమాధవమీనన్ సలహా

తమిళనాడు ఆయుర్వేద సమ్మేళన ప్రారంభోత్సవం

తిరువన్నపట్టణం, జనవరి 18 ఆయుస్సును వృద్ధిచేసుకొనుటకు గల సాధనములకు సంబంధించు శాస్త్రమే ఆయుర్వేదము మన పూర్వులకాల ఋషులు శరీర తత్వమును మరియు జ్ఞాన దృష్టితో అరయగల్గి ధోషము లను కుదుర్చుటకు సలహాయు ఉత్తమ వైద్య శాస్త్రమును తయారు చేసియున్నారు గనుక వినిష్టతను ప్రస్తుతకాలపు వైద్యులు వదలివేశ పోయినప్పటికిని ఆ వైద్య శాస్త్రము నశించకుండా కాపాడుటకైనా పరిశోధించడం అవసరం ఆయుర్వేద పద్ధతులు మూలమున విదేశీయ వైద్యము లు గుణముపొందని అనేక వ్యాధులు ఆయుర్వేదము మన మెరిగియున్నాము ఆయుర్వేదము మన దేశపరిస్థితులకు అను గుణ్యమైనది ఆయుర్వేదము యొక్క ప్రభావ మును అరయలేక దురభిమానముతో దానిని నిరసించుట తగదు ఆయుర్వేద వైద్యము అభివృద్ధి అయి వ్యాప్తిజరుగవలెనం టే దాని ప్రాశస్త్యము తెలియజేయు ప్రచారము పాటించుట అవసరము "అని మంత్రి శ్రీ మాధవమీనన్ గారు యీ దినం ఉదయం రసికరంజని పభాలలో 16వ తమిళనాడు ఆయుర్వేద సమ్మేళనము ప్రారంభించుచూ పలికిరి

ఈ మహా సభకు ఆయుర్వేద శిద్ధ, యునాని వైద్య శిఖామణులు పచ్చవు చేసి యుండిరి

### స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ శేషాలనుబ్రహ్మణ్య అయ్యర్ గారు ప్రతినిధులకు స్వాగతమొసగుచూ యిట్లనిరి ప్రస్తుతస్థితిలో యిటువంటి మహాసభ జరుపుట అత్యావసరము దేశము స్వాతంత్ర్యము పొందిన తరువాత

## కాంగ్రెస్ ఎగ్జిబిషన్

తేనాంపేట—మదరాసు

20 1 50 శుక్రవారము ఆకర్షణలు

తియేటరువద్ద: సా 4 30 గంటలకు తంజావూరు ఏ వీరాస్వామి అండ్ జయలక్ష్మీచే డమ్మీ గుర్రం నాట్యము

సా॥ 6 0 గంటలకు తెనాలి బేబీ పెంకట్రావు పార్టీవారిచే తెలుగునాటకము రామాంజనేయ యుద్ధము

సినిమా హాలువద్ద సా॥ 6 15 గంటలకు ఏ యూ చిన్నప్ప ఎం వి రాజమ్మ ఎన్ ఎస్ కృష్ణన్ టి ఎ మదురం నటించిన మాడరన్ తియేటర్సువారి ఉత్తమపుత్రకా

ఆవరణ లోపలలో ఎగ్జిబిషన్ వేళలు:

మ॥ 2 గంటలనుండి రా॥ 8 గంటలవరకు

మద్రాసు మౌంట్ రోడ్డులోని గ్రీన్ రేడియో కంపెనివారిచే లౌడ్ స్పీకర్ ఏర్పాట్లు చేయబడినవి

జాతీయ పతాకము

ఇండియా రిపబ్లిక్ మహోత్సవము

నకు త్రివర్ణ జండాలతో వలంకరింపుడు

సైజు: 10"×6" కాగితపు జండాలు 100 రు 4/ బాడ్జీలు 100 రు 1/ ప్రింటింగు కార్డు త్రికలరు ప్రింటు అర్డు తోడ్తో 100 రు 15/ మద్రాసు అర్డు ప్రెస్ 10 డేవిడ్ సన్ స్ట్రీట్ (బ్రాడ్వే) మద్రాసు 1

కాఫలెను

గుంటూరు గవర్నమెంటు హెడ్డు క్వార్టర్స్ హాస్పిటలు సర్జనుగా మన మెస్సుకు ఒక III గ్రేడు వాపసు కీపర కావలెను, తేదీము రు 45-1-70 ఇతర వివరములకొరకు ఈ దినపత్రికలోనికి వారికి వ్రాసి తెలుసుకొనవలెను

S SUNDARARAJAN, M B B S
District Medical Officer, Guntur

వేలం అమ్మకము

ఆదోనిలోని ఆలూరురోడ్డువద్ద, ఒక పెద్ద ఫ్యాక్టరీ స్థలము, దానిమీదవున్న బిల్డింగులతో, కేలముదారుల యిష్టము నసరించి ఒక లాటుగానైనా, అనేక లాట్లుగా విడదీసినైనా 5-2-50 ఆదివారము ఉ 11 గంటలకు, పదరు స్థలముద్ద బహిరంగ వేలమున అమ్మబడును పారిశ్రామికులకు, కాటన్ ప్రెస్సింగ్, జేలింగ్, జిన్నింగ్ ఫ్యాక్టరీ యాజమానులు కాగ అభివృద్ధి జెందిన పారిశ్రామిక యేరియాలో మధ్యన ఆదర్శమైన జ్ఞప్తి కలిగియుండుటకు యిది అపూర్వమైన అవకాశము పూర్తి వివరములకు, వేలము అమ్మకపు మరతులకు, దిగువ అడ్రెసుకు వ్రాయండి జకరయ్య సన్సు లిమిటెడ్, కేలముదారులు, నెం 1 నుంగంబాకం హైరోడ్డు, మద్రాసు (6)

ప్రకటన

పులివెందుల పంచాయితీబోర్డు

బ్రహ్మమూలమున తెలియజేయునది

దేవనగా 1950-51 వ సంవత్సరమునకు పులివెందుల పంచాయితీబోర్డు బారపు మార్గాట్టులో సుంకము వసూలుచేసుకొను హక్కును, కసువు పూడ్చుకొను హక్కును 1949-50 సంవత్సరమునలో పూర్వబడిన కసువు, సంతోషు వగైరాలు పంచాయితీబోర్డు ఆఫీసులో 28-2 50 వ తేదీ పొయంకాలము 3 గంటలకు వేలము జేయబడును పవాలదారు లందరు రు 100-0-0 డిపాజిటు కట్టి పాట పాడవలయును ప్రతి పవాలుదారుడు సాల్వెన్సి సర్టిఫికెట్ తోనూ తప్పనిసరిగా హాజరుపర్చవలయును

పులివెందుల పంచాయితీబోర్డు ఆఫీసు రు 400-0-0 బిలువగల 12 (పండ్రెండు) జాతీయ జాతీయుల పటములు పన్లై చేయుటకు సీలువేసిన టెండర్లు రు 30-0-0 డిపాజిట్టుతోనూ పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి 31-1-50 తేది పొయంకాలము 3 గంటలవరకు పంపుకొనవచ్చును ఇతర వివరములు రు 200 కట్టి ఆఫీసుకాలములో తెలుసుకొనవచ్చును

నందిపాటి శ్రీరాములు,
16-1-50 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆయిల్ యంజిన్లు

సీమలో రీకండిషన్ చేయబడినవి

డైరెక్టు ఇంపోర్టు



వివరములకు

ఇండో లంక ట్రేడర్సు,
38, లింగి ట్టి వీధి, మద్రాసు-1
ఫోన్ 1711 ఫోన్ 4452
Grams: "Indolanka"


## ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాలు

విజయవాడ, జనవరి 17 అగ్రశాసభ్యత్వఫారములు, రుసుము సైకము ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్ ఆదేశంప్రకారం జనవరి 10 వ రా కాం కార్యాలయానికి చేరినవనీ, రా కాం సంఘం ఆ ఫారాల జాబితాలను తయారుచేయుగడువును పొడిగించుచుండుట అనుమానస్పదముగ నున్నదని మరిపిళ్ళజాచిట్టి, మాగల వీరరాఘవయ్యగార్లు ఒక ప్రకటనచేసిరి

కుతత్వములు రెచ్చగొట్టుచున్నారని విద్యావంతులను అణచివేయుచున్నారని, అఖిలభారత కాంగ్రెస్ జాబితులపై దుష్ప్రచారము చేయుచున్నారని రంగాగారి అనుచరులపై విజయవాడ కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు అఖిలభారత కాంగ్రెసుకు ఫిర్యాదుచేసిరి జనవరి 15 వ కొందరు కార్యకర్తలు పండ్రంగి శేషరావుగారి అధ్యక్షతనుపమా వేళమై ప్రస్తుత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గమును రద్దుచేసి, వారిచర్యలపై విచారణజరిపించవలెనని అ భా కాం అధ్యక్షుని కోరుతూ తీర్మానించిరి

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం రాష్ట్రకాంగ్రెసుయొక్క తిరుగుబాటు ధోరణి అవలంబిస్తున్నదని అందుపై రా కాం చర్యతీసుకోగా కాంగ్రెస్ అధ్యక్షుడు పానిని నిలుపుదలచేసిరనీ, ఈ ధోరణి కాంగ్రెసు క్రమశిక్షణకు భంగం కలిగించిందనీ, ఈ జిల్లాకాంగ్రెసు కార్యనిర్వాహకులు, అ భా కాం కార్యవర్గం తీర్మానించినతర్వాతకూడా బస్సు యాత్రమానలనూ, పర్యటనలుపొందినవారిని కాంగ్రెసులో బాధ్యతాయుత పదవులనుంచి తొలగించలేదనీ, వీటన్నిటిని గురించి విచారణజరిపించవలెనని ఈ జి కాం వ్యవహారములను పర్యవేక్షణచేయుచుండవలసినదిగా సర్దార్ పటేలును కోరవలెనని అ భా కాం కార్యవర్గమును కోరుతూ ఏలూరు రా కాం అధ్యక్షుడు కొమ్మారెడ్డి సత్యనారాయణ పరప్రసాదరావు నర్సాపురం రా. కాం అధ్యక్షుడు ఇందుకూరి సత్యనారాయణరాజు తణుకు రా కాం అధ్యక్షుడు రామరాజు, చింతలపూడి రా కాం అధ్యక్షుడు ఎ కె త్రిరామలు, కావ్యూరు రా కాం కార్యదర్శి కా పట్టాభిరామయ్య, ప్రభృతులు 9 మంది తీర్మానంపంపిరి ఈ తీర్మానములను పండిత నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాద్, రంగా, జగజీవన్ రామ్, కామరాజనాడార్ ఎన్ నిజలింగప్ప, ఆజాద్ గార్లకుపంపిరి

## విజయవాడవార్తలు

కలియుగభీమ కీ॥ శే॥ కోడి రామమూర్తి నాయుడు వర్ధంతి జనవరి 16-న హనుమంతరాయ గ్రంథాలయములో జీబు వెంకయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగెను సుమ్మడిదల వెంకటసుబ్బారావు, గుంటూరు రాజాగార్లు ప్రసంగించిరి

ఇంచిపేట క్రిస్టియన్ లీగ్ వారు, భారతపార్లమెంటుకు ఎన్నికఅయిన అప్పికట్ల జోసెఫ్ సెగారికి 15 రాత్రి సన్మానము చేసిరి కాశీశ్వరరావు, పేటబాపయ్య, జి సోవెల్, వి మోజెస్ గారలు జోసెఫ్ గారిని అభినందించుచూ మాట్లాడిన తరువాత పరి శిఖామణిగారు విందు చేసిరి

16 వ తేదీన తెన్నేరులో అట్లూరి వెంకటనర్సయ్యగారి అధ్యక్షతనను జోసెఫ్ గారికి మరో సన్మానం జరిగెను ఆ పూరి వ్యక్తి కాంగ్రెసు తరఫున మట్టాలా జరస్ గారు సన్మాన పత్రమును సమర్పించిరి వెంకటనర్సయ్య, ఆర్ యస్ రాయలు, సుందరరామయ్యగార్లు ప్రసంగించిరి జోసెఫ్‌గారు ఉచితకిరీటిని సమాధాన మిచ్చినమీదట నవమ్మ అను బాలిక జాతీయ గీతములను పాడెను సుందర రామయ్యగారి వందనములతో సభముగిసెను

విజయవాడ నగర శిబిర కేంద్ర కాంగ్రెస్ కార్యకర్తల సంఘ కార్యాలయంలో 17-వ అప్పికట్ల జోసెఫ్‌గారి అధ్యక్షతను చుట్టల కార్మికులు సమావేశమై "జాతీయ చుట్టల కార్మికసంఘం" స్థాపించుకొనిరి మాధవపురి వేంకటరత్నం, గుండిపు రామన్నగార్లు మాట్లాడినమీదట సంఘమునకు గంజి కొండలరావు అధ్యక్షుడుగ, వావపల్లి రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగ, దబ్బేరు సత్యనారాయణ సహాయకార్యదర్శిగ, మంగిళ్ళూడి రామమూర్తి కోశాధికారిగ, ఖానపల్లి మాణిక్యం, కలూరు సుందర, పోడ సాని సత్యం కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయిరి బాబూజి అకాలమరణమునకు సంతాపము తెలుపుతూ తీర్మానించిరి

విద్యార్థులందరునూ, తేది 23-వ నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మదినోత్సవమును జరుపవలెనని విశాల ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి ప్రకటించుచున్నారు

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభ శాఖ ఒకటి ఏప్రిల్ మొదటివారములో, వరంగల్లులో ప్రారంభమగునని రాష్ట్ర హిందీ ప్రచార సభా కార్యదర్శి ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు తెలియజేయుచున్నారు

# ఆసియా జాతీయ కార్మిక ఫెడరేషన్ స్థాపన

## సింహళసమావేశంలోపాల్గొంటున్న వివిధదేశాలప్రతినిధుల నిర్ణయం

నూవరాఇలియా (సింహళం), జనవరి 18 ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ కార్మికసంస్థ ఆసియా ప్రాంతీయ సమావేశంలో, ఈ వేళ, అఫ్ఘనిస్థాన్ ఫిలిప్పీన్సు, సింహళదేశాల ప్రతినిధులు తమకు పొంచేతిక విద్యా సహాయాన్ని యిప్పించాలని విజ్ఞప్తిచేశారు తమకు వున్న ఆర్థిక, కార్మిక సమస్యల నన్నిటినీ కార్మిక సమావేశంలో నివేదించారు అంతర్జాతీయ కార్మిక సంఘం డైరెక్టర్ జనరల్ నివేదికలో తమ సమస్యలన్నీ పరిష్కరించుటకు తగిన సూత్రాలున్నాయన్నారు

ఈ నాటి సర్వసభ్య సమావేశంలో, సౌరధ్యసంఘం అధ్యక్షులు పీతారామరెడ్డి గారు ప్రతిపాదించిన నివేదికను కూడా పరిశీలించారు వ్యవసాయకూలీ నిర్మాణ సంఘం, కార్మికసహాయక కో-ఆపరేటివ్ సంఘం, కార్మిక పరిశీలనా సంఘం, కార్మిక శక్తి పరిశీలనా సంఘం—యీ అయిదు ఉపసంఘాలకూ నియమితులైన ప్రతినిధుల జాబితాలను ఆమోదించాలి

సర్వసభ్య సమావేశంలో సింహళ ప్రతినిధి యుండి కాండాగారు ఇలా ప్రసంగించారు

"మా దేశంలో, నగర ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగావుంది గ్రామీణ ప్రాంతాలలో పనులు అర్థరాత్రిగా వున్నయ్ సంపూర్ణమైన పరిపాటులలేవు కేవలం పాంతికవిద్యా సహాయమూ, పరస్పరం సహాయపడుతూంటే మరతులయిన విదేశ పెట్టుబడుల సహాయమూ కావాలి" అన్నారు

అఫ్ఘన్ ప్రతినిధికూడా యిదే అభిప్రాయాలు వెల్లడించారు

ఫిలిప్పైయిన్సు ప్రతినిధి కోనోరాడో తెనిఎజ్ ప్రసంగించుచూ, తమ దేశం యొక్క ఆర్థిక అభివృద్ధి అమెరికాయిచ్చే ఆర్థిక సహకారం మీద ఆధారపడి వున్నదన్నారు. ఫిలిప్పైయిన్సుకూ అమెరికాకూ మధ్య సంపూర్ణమైన ఆర్థిక సహకారం యేర్పడాలన్నారు

సింగపూర్ కార్మిక ప్రతినిధి అర్ కె ప్యామీగారు ప్రసంగించుచూ సింగపూరులో కార్మికుల స్థితిగతులు చాలా దుర్భరంగా వున్నాయన్నారు

"కార్మికులకు యిప్పటికే పదుపాయాలంటే యేమిటో కనిష్టవేతనాలంటే యేమిటో వారికి తెలియనే తెలియదు వారికి తీవ్రమైన ఇక్కట్లేవు లంటూలేవు సింగపూర్ పై న్యాయంలో 20,000 మంది పౌరశాఖ కార్మికులు పనిచేస్తున్నారు వీరిని ప్రభుత్వ నౌకర్ల క్రింద పరిగణించరు వీరు పడుతున్న బాధలు ఇనిన్ని కావు అసభ్యకరమైన ఈ పరిస్థితినుంచి వీరిని కాపాడటానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి

ఉపసంఘాల సమావేశాలు ఈ పాయంత్రం ప్రారంభమైనవి డైరెక్టరు జనరలు నివేదికపైని చర్చ లేవు జరగుతుంది

సూరకార ఉపసంఘ సమావేశంలో, ఫ్రాంచి ప్రతినిధి పాల్ రెమేడియర్ ప్రసంగించుచూ

'ప్రభుత్వంనుంచి క్రమమైన సహకారాన్ని ఆశించుచూ సహకార సంఘాలు స్వతంత్రంగా పనిచేయాలి ఈ సహకార సంఘాలమీద ప్రభుత్వాధిపత్యాన్ని ఏర్పడనివ్వకూడదు పశ్చిమ దేశాలలోని సహకారోద్యమాలకూ, ఆసియాలోని సహకారోద్యమాలకు వున్న ప్రధానమైన తేడా ఇదే'

'ఆసియా దేశాలలోవున్న ఆర్థిక స్థితులను ఆధారంగాతీసుకుని, యూరప్‌లోని సహకారోద్యమం దానంతట అదిప్రభవించింది గ్రామీణ ప్రాంతాలలో వున్న పేదలూ, కార్మికులూ దీన్ని ప్రారంభించారు

ఆసియాలో ఈవుద్యమాన్ని ప్రభుత్వాలుపనిబూనకొని చూపించవలసి వచ్చింది సహకారసంఘాలు తమ స్వంత సభ్యులనుంచీబలపడవలసి చేతూర్పులోవాటి లేకపోతే వాటికి ప్రజాబాహుళ్యానికి సేవచేసుకోగల శక్తిగాని వుండదు' అన్నారు

భారతప్రతినిధివర్గంలోని హరిగరవాన శాస్త్రిగారిని ఈ ప్రాంతీయ కార్మిక సంఘంలోని కార్మికవర్గానికి వాయువులుగా యెన్నుకున్నారు వీరు భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమావేశంలో కార్మికవర్గాల అభిప్రాయాల ప్రతిపాదకు వీరు ప్రధాన సారథిగా పనిచేస్తారు.

ఈ సమావేశాలలో మరికొంతమంది భారతీయులు ప్రముఖస్థానాలు వహించుతున్నారు కార్మిక ఆఫీసరుయిన్ ఉపసంఘంలోకి దేవేన్‌సన్ గారినీ, వ్యవసాయకూలీ సంఘానికి యం ఏ మాస్టర్ గారినీ, కార్మిక శక్తి పరిశీలనా సంఘానికి ఆబీదాలీ గారినీ సభ్యులుగా యెన్నుకొన్నారు

ఈ సమావేశాలలో చర్చించవలసిన విషయాలపై తమ దృక్పథాన్ని నిర్మొహమాటంగా చేసుకోవటానికిగాను భారతీయ ప్రతినిధి వర్గంవారు ఒక ప్రత్యేకఅనధికార సమావేశాన్ని జరుపుకుంటున్నారు

## ఆసియా కార్మిక ఫెడరేషన్ స్థాపన

అంతర్జాతీయ కార్మికసంఘం ఆసియా ప్రాంతీయ మహాసభకు హాజరైన ఆసియా దేశాల కార్మికులంతకాలికి "ఆసియా కార్మిక ఫెడరేషన్" అనే పేర ఒక నూతన సంస్థను స్థాపించటానికి నిర్ణయించారు ఈ సంస్థ యొక్క ప్రారంభానికి తగిన సన్నాహాలన్నీ పూర్తి అయినవి ఈ సంస్థ యొక్క సర్వ సభ్య సమావేశం ఈ రాత్రికి జరుగుతుంది ఈ సమావేశానికి ప్రాంతీయ కార్మిక సంఘ సమావేశాలకూ సంబంధం లేదు

ఈ సమావేశంలో, భారత దేశం, సింహళం, పాకిస్థాన్, సింగపూర్, బిటిష్ బోర్నియో, మలయా, ఫిలిప్పైయిన్సు, జపాన్ మొదలైన దేశాల కార్మిక ప్రతినిధులంతా పాల్గొంటారు వారాంతంలో బర్మా హాంకాంగ్ చైనా దేశాల ప్రతినిధులు కూడా వచ్చిచేరగలరని అనుకుంటున్నారు.

ఇలాంటి సంస్థను స్థాపించాలనే ఉద్యమాన్ని ప్రారంభించిన వారు భారతీయ కార్మిక వర్గ నాయకులు దేవేన్‌సేన్ గారు వీరు పత్రికా విలేఖరులకు ఇలా తెలియజేశారు, "ఈ సంస్థ ఆసియా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థగా పనిచేస్తుంది ఈ సంస్థలో, 80 లక్షల మంది కార్మికులు సభ్యత్వం వహిస్తారు" అన్నారు

"నిరంతర కష్టుల చెప్పు చేతల్లో పడుతూ, ఈ మధ్య పెకింగ్‌లో సమావేశమైన ఆసియా ట్రేడ్ యూనియన్ సంస్థలకు ఇది ప్రతి సవాలుగా పనిచేస్తుందన్నారు

"ఈ సంస్థ ఇటీవల లండన్‌లో యేర్పాటైన అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సమాఖ్యకు అనుబంధ సంస్థగా పనిచేస్తుంది" అన్నారు

రాత్రికి జరిగే సర్వసభ్య సమావేశంలో సంస్థ నిర్మాణ నియంధనావళిని ఆమోదించుతారు అంతర్జాతీయ కార్మిక సంఘంలో ఆసియా కార్మిక వర్గ ప్రాతినిధ్యాన్ని పెంచాలని తీర్మానించారు

## ఢిల్లీకి కాంగ్రెస్ రాయబారం

పశ్చిమగోదావరి కాంగ్రెసు వ్యవహారాల్లో 'పైవారి' ప్రమేయం

ఏలూరు, జనవరి 18 స్థానిక కాంగ్రెస్ వ్యవహారాల నిర్వహణలో రాష్ట్ర మంత్రి శ్రీ॥ పట్టాభి సీతారామయ్య, కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగారలు అనవసరంగా జోక్యం చేసుకొంటున్నారనీ, పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘం కాంగ్రెసు అధికారులను ఎదిరిస్తూ, క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నదనీ తెలియజేయుటకు గతరాత్రి ఢిల్లీకి ఒక రాయబారవర్గం వెళ్లింది ఇందులో అయ్యదేవర కాళేశ్వరరావు, కామ్మారెడ్డి సూర్యనారాయణ ఎస్ చలపతిరావు, అల్లూరి బాపిరాజుగారలు ఉన్నారు

## కడప జిల్లామునసబు బందరుకు బదిలీ

ప్రొద్దుటూరు పురపాలక సంఘాధ్యక్షుని విందు

ప్రొద్దుటూరు జనవరి 14 స్థానిక జిల్లా మునసబు వెంకటప్పగారు మచిలీపట్నం సబుజడ్జీగా బదిలీ అయిన సందర్భంలో నిన్నరాత్రి స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు పాణ్యం యర్రమునిరెడ్డిగారు వెంకటప్పగారి గౌరవార్థం విందు చేశారు ఇందులో పురపాలక సంఘ సభ్యులు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు బి రామారెడ్డి, యర్రమునిరెడ్డిగారలు వెంకటప్పగారి గుణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు

నేటి మధ్యాహ్నం, వి కొండారెడ్డిగారు వెంకటప్పగారిగౌరవార్థంఅల్పాహార విందు ఏర్పాటు చేశారు

## ఒరిస్సా జమీందారీ రద్దు బిల్లు

ప్రజాభిప్రాయమునకై ప్రకటన

కటకము జనవరి 17 ఒరిస్సాప్రధాని హరికృష్ణ మహతాబ్‌గారు నేడు రాష్ట్రీయ ఎసెంబ్లీలో ఒరిస్సా జమీందారీల రద్దుబిల్లును సెలెక్టుకమిటీ విచారణకు పంపవలెనని ఆయన కోరెను బిల్లును ప్రజాభిప్రాయమునకై ప్రకటింపవలెనని ప్రతిపక్షవర్గమువారు కోరిరి ఏప్రిల్ 15 లోపుగా ప్రజాభిప్రాయము గ్రహింపబడుటకై బిల్లును ప్రకటింపవలెనని ప్రతిపక్షవర్గ సభ్యుడు శ్రీ నారాయణమూర్తిగారు ప్రతిపాదించిరి ఈ ప్రతిపాదనకు సవరణగా, బిల్లుపై మార్చి 17 తేదీలోపుగా అభిప్రాయములు గ్రహింపవలెనని కాంగ్రెస్‌పార్టీ సభ్యుడు దీనబంధుసాహుగారు ప్రతిపాదించిరి ఈ సవరణ సభవారిచే ఆమోదింపబడెను

బిల్లును ప్రధాని ప్రతిపాదించుచు బిల్లు రాజకీయమైనదికాదని జమీందారులపై కనికరింపుగాను ఉద్దేశ్యముతో ప్రతిపాదింపబడినదికాదని ప్రజాస్వామ్య భారత రాజ్యాంగ విధానమునకు అనుగుణముగా సంస్థాగతమైన పునర్నిర్మాణము ఉద్దేశ్యముతో ప్రతిపాదింపబడినదని చెప్పారు ఇట్టి శాసనమును యితరరాష్ట్రములు యిదివరకే ప్రతిపాదించెనని దానిని ఆలస్యము చేయవలసిన అవసరము లేదని చెప్పారు

## రేషన్ షాపులలో మంచిబియ్యంసప్లయి

ఢిల్లీ, జనవరి 17 రేషను షాపులలో ప్రజలకు యిస్తున్నబియ్యం ఆహారధాన్యములు మంచిరకమైనవి శుద్ధమైనవి సప్లయి చేయబడునట్లుగా కనిపెట్టి చూచుటకై కేంద్ర ప్రభుత్వము కొన్ని బందోబస్తులు చేయదలంచి యున్నది ఆయా పట్టణములందు రేషనుషాపులను తనిఖీచేయుటకై కమిటీలను ఏర్పాటు చేయుట అవసరమని రాష్ట్రీయ ప్రభుత్వములకు కేంద్ర ప్రభుత్వము సూచించెను గవర్నమెంటు వారిప్రధాన్యపుగిడ్డంగులు ఉన్నటువంటి ప్రతి ప్రాంతములోను రేషనుషాపుల తనిఖీ వారుండవలెను ఈ కమిటీలయందు రాష్ట్రీయ శాసన సభ్యులెవరైనను అట్టవారుండ వలెనని చేరి యుండవచ్చును

## ప్రపంచ ఆరోగ్యసంస్థకు సభ్యుల బాకీలు

జినీవా, జనవరి 16 ప్రపంచ ఆరోగ్య సంస్థయొక్క కార్యనిర్వాహక వర్గం వారు సర్ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలియారు అధ్యక్షతను ఇక్కడ సమావేశమైనారు ఆరోగ్య సంస్థనుంచి తొలగాలని రష్యా, బ్యెలోరష్యా, యూక్రేన్ బల్గేరియాలు చేసిన నిర్ణయాన్ని గురించి పునరాలోచన చేయుంచే ప్రయత్నాలు మానాలని బ్రిటిషు ప్రతినిధి డా॥ మెల్విక్ మెకంజీ చేసిన సూచన తోసిపుచ్చబడింది 1949 లో పైనాలుపదేశాలూ వెళ్లిపోవడం వారి అంతిమ నిర్ణయంకాదనీ, ఇంకా వారిని రప్పించే కృషిజరగాలనీ, లక్ష్మణస్వామి మొదలియారు అన్నారు మే నెలలో ఇక్కడజరిగే ఆరోగ్య మహాసభ వారికి నిర్ణయాధికారం వదలబడింది

సంస్థకు సభ్యులనుంచి రావలసిన బాకీలను అధ్యక్షుడీవిధంగా వివరించాడు

1949 లో సభ్యులు చెల్లించని మొత్తం 1,347,628 డాలర్లు, ఇందులో రష్యా ఇవ్వవలసినది 8 05,837, చైనా 2,89, 832, ఇండియా 1,56, 176, ఇటలీ 1,01, 441, డాలర్లు 1948 కాలపు బాకీలు కూడా 8,67, 676 డాలర్లువావలసిఉన్నవి

రేంజేర్లకుగాను చైనా ఇవ్వవలసినది 5,69, 728 డాలర్లు, ఇటలీ 1 99, 405 డాలర్లు, అర్జంటీనా 1,76, 665 డాలర్లు

పైన చెప్పిన పాలుపదేశాలూ సభ్యత్వం చాలించుకొన్న సమయంలో 7,12, 8 6 డాలర్లు బాకీపెట్టి వెళ్లారు ఒక్క బ్రిటేరియా మాత్రమే తాను ఇవ్వవలసిన 6 600 లో సగం ఇచ్చింది

ఈ సంస్థ ఖర్చు కింద అదనంగా 1,461,980 డాలర్లు సభ్యులచే ఆమోదించబడింది ఈ మొత్తంలో ఇంతవరకు లభించినది 218, 990 డాలర్లు మాత్రమే ఇందులోనూ 158,000 డాలర్లు బ్రిటను మాత్రమే ఇచ్చింది

## చరసాలలలో కమ్యూనిస్టుల దౌర్జన్యములు

లక్నో, జనవరి 17 సం॥ రాత్రుల యందలి 7 చెరసాలలలో కమ్యూనిస్టు డిటెన్యూలు దౌర్జన్యమూకు గడంగిరని రాష్ట్రీయ ఎసెంబ్లీలో నేడు ప్రధానిపార్లమెంటరీ కార్యదర్శి ఒక ప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పెను

## పాకిస్థాన్ విడుదల చేసిన జనపనార

కలకత్తా చేరింది

కలకత్తా, జనవరి 17 ఈ వేళ సుమారు మూడు వేల మణుగుల జనపనారతో నిండిన 4 స్టీమరు కలకత్తా రేవుకు వచ్చాయి ఈ ఓడలు ఇంతకు పూర్వం తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వం చేత నిలిపివేయబడ్డాయని తెలుస్తున్నది ఈ జనపనారను ఇంతకు పూర్వమే ఇండియాలోని జనపనార మిల్లులు కొన్నాయని తెలుస్తున్నది

మారకపు విలువ తగ్గించడానికి పూర్వం పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియాలోని జనపనార యంత్రాలయాలు కొన్న జనపనారను రవాణా కానుండా నిలిపివేసింది పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పుడే కొంత తేయాకును కూడా రవాణా కానుండా నిలిపివేసిందని తెలుస్తున్నది అయితే పాకిస్థాన్ ఈ రెండు వస్తువులను విడుదల చేస్తూ గత వారం ఉత్తరువులు జారీ చేసింది ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్య ఈ మధ్య జరిగిన సంప్రతింపుల వల్లనే ఇది సాధ్యమయినదనీ, జనపనార విడుదల క్రమ క్రమంగా జరగ గలదనీ కూడా తెలుస్తున్నది

## పాకిస్థాన్‌లో హిందువులపై అత్యాచారాలు

ప్రొఫెసర్ బి. ఎన్ నగ్రాణీ ప్రకటన

బొంబాయి, జనవరి 17 కరాచీ అల్పసంఖ్యాకుల సంఘ ప్రతినిధి ప్రొఫెసర్ బి యన్ నగ్రాణీ ఈ వేళ ఇక్కడ పత్రికాప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ, పాకిస్థానులో ఉన్న హిందువులను పాకిస్థానునుంచి బలవంతంగా తరిమివెయ్యడానికి పాకిస్థాన్ హిందు హిందువులపై అనేకమైన అత్యాచారాలు చేస్తున్నారని అన్నారు పాకిస్థాన్‌లోని హిందువులను అక్కడనుంచి పంపించివెయ్యడానికి ప్రయత్నిస్తున్నారనే కేరంమీద ప్రొఫెసర్ నగ్రాణీ ఈ మధ్యనే పాకిస్థాన్ నుంచి పంపింపబడ్డారు సింధులో ప్రస్తుతం హిందువులు అసంతృప్తి విస్తున్న బాధ్యతలను గురించి ప్రొఫెసర్ నగ్రాణీ ఇంకా ఇట్లాగ అన్నారు "పాకిస్థాన్‌లో హిందువులు సహజమైనదియనుతమైనా అంగీకరించాలి, లేకపోతే సర్వనాశనానికైనా సిద్ధపడాలి పాకిస్థాన్ ప్రభుత్వం కరణాల్లు ఆస్తి అనే పెంపొందిన మూఢాములు, ఇట్లు మొదలైనవన్నీ లాగివేసుకుంటున్నది హిందూ బాలికలను అపహరించుకుపోతున్నారు దేవాలయాదులన్నీ ధ్వంసంచేసి కొన్నింటిని కబేళాలుగా వాడుకున్నారు పాకిస్థానులో ఒకనియమం అనేది ఏదీలేదు పాకిస్థానులోని మహమ్మదీయ శరణార్థులు నందరినీ, హిందువులయిర్లు బలవంతంగా ఆక్రమించలసిందని ప్రోత్సహిస్తున్నారు ఇండియాప్రభుత్వం చేసే అభ్యర్థనలను పాకిస్థాను ప్రభుత్వం ఎంతమాత్రము లక్ష్యపెట్టదు పాకిస్థాన్‌లో ఇండియాతో యుద్ధం చెయ్యడానికి కావలసినప్రయత్నాలన్నీ చేస్తున్నారు ఇంకా పాకిస్థాన్‌లో మిగిలిన హిందువులందరినీ ఖిల్లగొట్టడానికికూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి"

న్యూఢిల్లీ, జనవరి 17 నూతన చైనా ప్రభుత్వాన్ని తాము గుర్తించినట్లుగా తంతివార్తా- చైనా విదేశాంగ మంత్రికి ఆప్ఘనిస్తాను ప్రభుత్వం నిన్న తెలిపినట్లు కాబూలు రేడియో గత రాత్రి ప్రకటించింది

## పాకిస్థాన్-ఇండియా కాల్వ తగాదా

న్యాయమూర్తి బగ్గే మధ్యవర్తిత్వానికి కరాచీ సమ్మతి

కరాచీ, జనవరి 17 పంజాబులోనున్న పులేమాన్కీ కాల్వ విషయములో ఇండియా పాకిస్థానులకు మధ్యనున్న తగాదాను పరిష్కరించుటకై న్యాయమూర్తి బగ్గేగారి అధ్యక్షతను ఏర్పడియున్న విచారణమండలి మధ్యవర్తిత్వం వహించుటకు పాకిస్థాను ప్రభుత్వమున్ను ఇండియా ప్రభుత్వమున్ను అంగీకరించినవని నేడు పాకిస్థాను పార్లమెంటులో విదేశాంగశాఖ ఉపమంత్రియగు మహమ్మదు హుసేన్‌గారు ప్రకటించిరి. బెంగాలులోను భోలగానుకు సంబంధించిన తగాదాకూడా యీ విచారణమండలి యొక్క మధ్యవర్తిత్వము ద్వారానే పరిష్కారము కావలెనని పాకిస్థాను ప్రభుత్వము కోరుచున్నదని మూసిందెను ఈ విషయములో యిండియా ప్రభుత్వపు ప్రత్యుత్తరమునకై నిరీక్షించుచున్నామని చెప్పెను

పాకిస్థాన్ ఇండియాతో యుద్ధం చెయ్యడానికి కావలసినప్రయత్నాలన్నీ చేస్తున్నారు ఇంకా పాకిస్థాన్‌లో మిగిలిన హిందువులందరినీ ఖిల్లగొట్టడానికికూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి"


20-1-50 నుండి 5-వ వారము పురోగమించుచున్నది

అశోక్ థియేటర్

(41, సిడెన్‌హామ్సు రోడ్డు, పెరియమెట్టు
కార్పొరేషన్ స్టేడియం యెదురుగా)

నగరములో అధునికమైన సమస్త సౌకర్యములు కలిగిన అందమైన థియేటరు

మెహబూబ్ అత్యద్భుత సృష్టి

అందాజ్

ఇది విడుదలచేయబడిన ప్రతిచోట అన్ని యితర చిత్రములను మించినది

నటించినది నర్గిస్, దిలీప్ కుమార్, రాజ్ కపూర్, వి హెచ్ దేశాయ్, కక్కూ

రోజూ 3 ఆటలు మ॥ 8-0, సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు

రు 2-8-0, రు 1-14-0 టిక్కెట్లు ప్రతి రోజు ఉదయము 9-30 గంటలనుండి 11-30 గంటలవరకు ముందుగా కొనుక్కొనవచ్చును

నేడే చూడండి.

మద్రాసు - ప్రభాత్

ఈ సంవత్సరపు మిక్కిలి అద్భుతమైన కథ

ఫేమస్ పిక్చర్స్‌వారి నూతనసృష్టి

ప్యార్ - కీ - జీత్, బారీ బెహెన్ తరువాత

హమారీ మన్‌జిల్

నటించినది
నిరూప రాయ్, ప్రేం అదిబ్,
యశోధర కట్జు, గోపి.

19-1-1950 నుంచి

దీ